# أَهَمِّيَّةُ الصَّلَاةِ

# 4. నమాజు ఆవశ్యకత

**మతసిద్ధాంతం 8 : నమాజు సలుపనివాని ప్రతిఫలము ఖారూన్, ఫిర్ఔన్, హామాన్, ఉబై ఇబ్నే ఖలఫ్‌తో అగును.**

عَنْ عَبْدِاللّٰهِ بْنِ عَمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللّٰهُ عَنْهُمَا عَنِ النَّبِيِّ ﷺ أَنَّهُ ذَكَرَ الصَّلَاةَ يَوْماً فَقَالَ: مَنْ حَافَظَ عَلَيْهَا كَانَتْ لَهُ نُوْرًا وَبُرْهَانًا وَنَجَاةً يَوْمَ الْقِيَامَةِ وَمَنْ لَمْ يُحَافِظْ عَلَيْهَا لَمْ تَكُنْ لَهُ نُوْرًا وَلَا بُرْهَاناً وَلَا نَجَاةً وَكَانَ يَوْمَ الْقِيَامَةِ مَعَ قَارُوْنَ وَفِرْعَوْنَ وَهَامَانَ وَأُبَيِّ بْنِ خَلَفٍ. رَوَاهُ أَحْمَدُ وَالدَّارِمِيُّ وَالْبَيْهَقِيُّ

హ్జరత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ ఇబ్నుల్ ఆస్ (రజి) గారు ఇలా పలికారు : అంటున్నారు. ఒక రోజు దైవప్రవక్త (స.అ.సం.) గారు నమాజును గురించి ప్రస్తావించుచు ఇలా ఆదేశించారు :

"ఎవడు నమాజును పాటించునో అతని కొఱకు అంతిమ దినమున నమాజు విముక్తికి కారణమగును. మఱెవడు నమాజును పాటించలేదో (అనగా క్రమ పద్ధతిలో సమయము తప్పక స్థిరముగా నమాజు పాటించలేదో) అతని కొఱకు జ్యోతియు, ధృవపత్రమును విముక్తియు నుండవు. అంతిమ దినమున అతని ఫలితము ఖారూన్ ఫిరౌన్, హామాన్ మఱియు ఉబై ఇబ్నే ఖలఫ్‌తో అగును. (అహ్మద్, దారమి మఱియు బైహఖీ)

**మతసిద్ధాంతం 9 : ఇస్లాం మఱియు కుఫ్ర్ కు మధ్య వ్యత్యాసము చూపునది నమాజ్**

عَنْ جَابِرٍ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُوْلُ اللّٰهِ ﷺ: بَيْنَ الْعَبْدِ وَبَيْنَ الْكُفْرِ تَرْكُ الصَّلَاةِ. رَوَاهُ مُسْلِمٌ

https://teluguislam.net

హ|జత్ జాబిర్ (రజి) గారు ఇలా అన్నారు : రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు ఇలా ఉపదేశించారు. "ముస్లిం భక్తునికిని కుఫ్ర్ కును మధ్య వ్యత్యాసము నమాజును వదలివేయుటయే" (ముస్లిం)

**మతసిద్ధాంతం 10 : పది సంవత్సరముల వయస్సు వరకు పిల్లవాడు నమాజుకు అలవడకపోతే అతనిని కొట్టి నమాజు చేయించవలెను.**

عَنْ عَمْرِو بْنِ شُعَيْبٍ عَنْ أَبِيهِ عَنْ جَدِّهِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ : مُرُوا أَوْلَادَكُمْ بِالصَّلَاةِ وَهُمْ أَبْنَاءُ سَبْعِ سِنِيْنَ وَاضْرِبُوهُمْ عَلَيْهَا وَهُمْ أَبْنَاءُ عَشْرِ سِنِيْنَ وَفَرِّقُوا بَيْنَهُمْ فِي الْمَضَاجِعِ . رَوَاهُ أَبُو دَاوُدَ

హ|జత్ అమర్ తన తండ్రి షుఐబ్ తోను మఱియు షుఐబు తన తాతగారగు అమర్ ఇబ్నుల్ ఆస్ గారి తోను విని ఇలా ఉల్లేఖించారు.

రసూలుల్లాహ్ (స.అ.సం.) గారు ఇలా ఆదేశించారు. "మీ పిల్లలు ఏడు సంవత్సరముల వయస్సుకు ఎదిగితే వారిని నమాజు చదువుము అని ఆదేశించండి. పది సంవత్సరముల వయస్సుకు ఎదిగినప్పుడు నమాజు చదివించుటకు వారిని కొట్టుడు మఱియు పదిసంవత్సరముల పిల్లలను వేర్వేరు పడకల మీద పరుండ బెట్టండి. (అబూదావూద్).

**మతసిద్ధాంతం 11 : కేవలము అసరు నమాజు వదలి వేయుట ఒక వ్యక్తి తన మొత్తము ధనమును ఆలు బిడ్డలను పోగొట్టుకొన్న దానితో సమానము.**

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ قَالَ رَسُولُ اللهِ ﷺ : اَلَّذِي تَفُوتُهُ صَلَاةُ الْعَصْرِ فَكَأَنَّمَا وُتِرَ أَهْلَهُ وَمَالَهُ . مُتَّفَقٌ عَلَيْهِ

హ|జత్ ఇబ్నె ఉమర్ (రజి) గారు ఇలా ఉల్లేఖించారు : మహా ప్రవక్త (స.అ.సం.) గారు ఇలా: ఉపదేశించారు. ఏ వ్యక్తి అసరు నమాజు చేయలేదో అతని పరిస్థితి తన మొత్తము ధనమును ఆస్తిపాస్తులను మఱియు ఆలుబిడ్డలను పోగొట్టు కొన్న వ్యక్తితో సమానము (నమాజును వదులుట వలన కలుగు నష్టమును ఈ హదీసు నందు తెలుపడము జరిగింది.) (బుఖారీ, ముస్లిం).

https://teluguislam.net

**మతసిద్ధాంతం 12 : రోగి ఏ విధమున నమాజు ఆచరించు వసతి కలిగియున్నాడో అలా ఆచరించవచ్చును.**

عَنْ عِمْرَانَ بْنِ حُصَيْنٍ رَضِيَ اللّٰهُ عَنْهُ كَانَتْ بِيَ بَوَاسِيرُ فَسَأَلْتُ النَّبِيَّ ﷺ عَنِ الصَّلَاةِ فَقَالَ: صَلِّ قَائِمًا فَإِنْ لَمْ تَسْتَطِعْ فَقَاعِداً فَإِنْ لَمْ تَسْتَطِعْ فَعَلَىٰ جَنْبِكَ. رَوَاهُ أَحْمَدُ وَالْبُخَارِيُّ وَأَبُو دَاوُدَ وَالنَّسَائِيُّ وَالتِّرْمِذِيُّ وَابْنُ مَاجَه.

హజ్రత్ ఇమ్రాన్ బిన్ హుసైన్ (ర.అ) గారు ఇలా పలికారు : నేను "బవాసీర్" (మూలవ్యాధి) అను రోగము కలిగియుంటిని. నేను దైవప్రవక్త (స.అ.సం) గారితో నమాజు సలుపు విషయము నడిగితిని ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారు. "నిలబడి నమాజు సలుప గలిగితే నిలబడి నమాజు చేయుము. లేక కూర్చుని చేయగలిగితే కూర్చొని నమాజు చేయుము. లేక పరుండి ఆచరించగలిగితే పరుండియే ఆచరించుము." (అహ్మద్, బుఖారీ, అబూదా ఊద్, నసాయి మఱియు ఇబ్నెమాజా)

**మతసిద్ధాంతం 13 : నమాజుపట్ల నిర్లక్ష్యము చేసి నందులకు శిక్ష**

عَنْ سَمُرَةَ بْنِ جُنْدُبٍ رَضِيَ اللّٰهُ عَنْهُ عَنِ النَّبِيِّ ﷺ فِي الرُّؤْيَا قَالَ: أَمَّا الَّذِي يُثْلَغُ رَأْسُهُ بِالْحَجَرِ فَإِنَّهُ يَأْخُذُ الْقُرْآنَ فَيَرْفُضُهُ وَيَنَامُ عَنِ الصَّلَاةِ الْمَكْتُوبَةِ. رَوَاهُ الْبُخَارِيُّ.

హజ్రత్ సమురాబిన్ జున్ దబ్ (రజి) గారు ప్రవక్త (స.అ.సం) గారి కలను గుఱించిన హదీసును తెలుపుచూ ప్రవక్త (స.అ.సం) గారు ఇలా ఆదేశించారని తెలిపారు. "ఏ వ్యక్తి ఖురాను కంఠస్తము చేసి మరచి పోవునో మఱియు ఫరజ్ నమాజు చేయక ఏ వ్యక్తి నిదుర పోవునో వాని తల అంతిమ దినమున రాతిబండతో నలగగొట్టబడును." (బుఖారీ)

**మతసిద్ధాంతం 14 : ఫజరు మరియు ఇషా నమాజుల కొఱకు మస్జిదునకు రాకపోవుట మునాఫిఖ్ (కపటి) యొక్క చిహ్నము.**

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللّٰهُ عَنْهُ قَالَ قَالَ رَسُولُ اللّٰهِ ﷺ أَثْقَلُ الصَّلَاةِ عَلَى الْمُنَافِقِينَ صَلَاةُ الْعِشَاءِ وَصَلَاةُ الْفَجْرِ وَلَوْ يَعْلَمُونَ مَا فِيهِمَا لَأَتَوْهُمَا وَلَوْ حَبْواً. مُتَّفَقٌ عَلَيْهِ.

హజ్రత్ అబూహురైరా (ర.అ) గారు ఇలా ప్రవచించారు : రసూలుల్లాహ్ (స.అ.సం) గారు ఇలా ఆజ్ఞాపించారు. "ఇషా మఱియు ఫజరు నమాజులు సలుపుట మునాఫిఖీన్‌కు (కపటులకు) అత్యంత కష్టసాధ్యమైన కార్యము. వారికి ఈ నమాజుల పుణ్యఫలము తెలిసి ఉంటే వాటి వేళలలో మోకాళ్ళు ఈడ్చుకుంటు అయినా నమాజు సలుపుటకు తప్పక వస్తారు. (బుఖారీ, ముస్లిం)

https://teluguislam.net